ఎథిక్స్ కమిటీ పేరిట కక్ష సాధింపు..




వివరాలు 2లో..

బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం, 27 ఆగస్టు-2026 balagamtv100@gmail.com పేజీలు-8

ఫాస్టాగ్ నుంచే ట్రాఫిక్ చలాన్ల వసూలు..



వివరాలు 2లో..

# డిమాండ్‌కు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తి




- రేర్ ఎర్త్ ఖనిజాల కోసం ప్రయత్నం కొనసాగించాలి
- సింగరేణి అధికారులకు భట్టి దిశానిర్దేశం

హైదరాబాద్, ఆగస్టు 25 : ఎల్‌నినో ప్రభావం వల్ల విద్యుత్ అవసరాలు పెరిగిన నేపథ్యంలో డిమాండ్ కు తగ్గట్టుగా సింగరేణి బొగ్గు ఉత్పత్తిని పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ లో సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన భద్రత విషయంలో సింగరేణి తన పాత్రను మరింత గా పోషించాలని అన్నారు. లాభదాయక సంస్థగా సింగరేణిని నిలబెట్టేందుకు

మిగతా 3లో..

# 22ఏతో కమీషన్ల దందా..

- ఆందోళన వద్దు.. మేమున్నాం
- వేధింపుల సర్కార్‌ను గద్దె దించేదాకా బీఆర్ఎస్ పోరాటం
- ప్రభుత్వం మెడలు వంచైనా 22ఏ బాధితులకు న్యాయం చేస్తం
- తక్షణమే నిషేధ జాబితా నుంచి ఆ భూములన్నీ తొలగించాలి
- లేకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తం, సెక్రటేరియట్‌ను ముట్టడిస్తం
- రేవంత్‌ది భూముల దందా
- ప్రభుత్వ ఆస్తులు, భూములను అమ్మడమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన
- కూకట్‌పల్లిలో 22ఏ బాధితుల మహాగర్జనలో హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్, ఆగస్టు 25: 22ఏ బాధితులు ఆందోళనపడొద్దని.. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే సామాన్యుల ఆస్తులను కాపాడేం దుకు రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్‌రావు మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభపక్ష ఉపనేత, హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నిషేధ జాబితాలో చేర్చిన భూములన్నింటినీ తక్షణమే రాత్రికి రాత్రే తొలగించకపోతే సెప్టెంబర్ 7న అసెంబ్లీని స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే బాధితులందరినీ ఏకం చేసి సెక్రటేరియట్ ముట్టడిస్తామని తేల్చిచెప్పారు. ఢిల్లీలో నీట్ విద్యార్థుల పోరాటం తరహాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టంచేశారు.బుధవారం కూకట్‌పల్లి పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ఎన్ఆర్ఎస్ఏ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన 22ఏ బాధిత కుటుంబాల ఆవేదన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితుల గోడు విన్న హరీశ్‌రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇక్కడే నివాసం ఉంటున్న సామాన్యులు కబ్జాదారులా? లేక ప్రజల హక్కులను లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమే అసలైన కబ్జాదారా? అని నిలదీశారు. అసలు

మిగతా 3లో..

## ట్రాఫిక్ చలాన్ల ఆటోడెబిట్ రాజ్యాంగ విరుద్ధం



- సర్కార్ యోచనను వెనక్కి తీసుకోవాలి
- ప్రజల హక్కులు కాలరాయడం తగదు
- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

మిగతా 3లో..

## నేపాల్‌లో జలవిలయం



- ఎటుచూసినా బురద
- 157 మందికి పైగా మృతి
- 750 మందికి పైగా గల్లంతు
- వీరిలో భారత్‌కు చెందినవారు 133
- తెలుగువారు సురక్షితం
- భూకంపం, కొండచరియలు విరిగిపడటం వల్లే విపత్తు
- కండ్లముందే తుడిచిపెట్టుకుపోయిన రెండు జిల్లాలు
- 8 జిల్లాల్లో ఎఫెక్ట్..
- కొట్టుకుపోయినవందల గ్రామాలు
- గల్లంతైనవారిలో ఈషా ఫౌండేషన్‌కు చెందిన 77 మంది

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : ప్రకృతి సోయగాలతో ఆకట్టుకొనే హిమాలయ దేశం నేపాల్‌లో బుధవారం జలప్రళయం సంభవించింది. హఠాత్తుగా పోటెత్తిన వరద బీభత్సం సృష్టించింది. నేపాల్‌కుపైనున్న టిబెట్‌లో మొదలైన ఆకస్మిక వరదలు సెంట్రల్ నేపాల్‌ను దాదాపు తుడిచిపెట్టాయి. ఈ క్రమంలో పలు గ్రామాలు, పట్టణాలు, కీలకమైన వంతెనలు, డజనుకుపైగా జల విద్యుత్తు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. ఈ ప్రకృతి విలయంలో 157మందికిపైగా మృత్యువాత పడగా, 750 మందికిపైగా గల్లంతయ్యారు. ఈ సంఖ్య భారీగా పెరిగే

మిగతా 3లో..

## సాగర్‌పై ఏపీ దౌర్జన్యం



- నీటి తరలింపులో మరోసారి జులుం
- రేవంత్ సర్కార్ ఉదాసీనతతో రెచ్చిపోయిన ఏపీ
- కృష్ణా రివర్‌బోర్డు అనుమతి లేకపోయినా దుశ్చర్య
- విద్యుదుత్పత్తి కోసమని నమ్మబలికి గేట్లెత్తిన వైనం
- అడ్డుకోబోయిన రాష్ట్ర అధికారులకూ బెదిరింపులు
- తప్పనిస్థితిలో తాగునీటి కోసం ఎడమకాలువ ఓపెన్
- డ్యామ్ వద్ద పోలీసు పహారా ఉన్నా లెక్కచేయని ఏపీ

హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణ సర్కార్ ఉదాసీనతను ఆసరాగా చేసుకొని మరోసారి నాగార్జున సాగర్ డ్యామ్‌పై ఏపీ ప్రభుత్వం దౌర్జన్యానికి దిగింది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ) అనుమతి లేకుండా, కనీస ముందస్తు సమాచారం లేకుండా నీటిని తరలించుకుపోతున్నది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహణలో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువ ద్వారా బుధవారం ఉదయం 11 గంటలకు నీటిని విడుదల చేశారు.ఈ నీరు తాగునీటి అవసరాలకా?..సాగునీటి అవసరాలకా..?అనేది కూడా ఏపీ అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. అధికార వర్గాల సమాచారం ప్రకారం బుధవారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఏపీ ఇరిగేషన్ ఎస్ఈ, స్థానిక అధికారులు డ్యామ్‌పైకి

మిగతా 3లో..

## సుష్మిత వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు



- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ

హైదరాబాద్, ఆగస్టు 25 : తన కూతురు కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలకు, తమకు సంబంధం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సుష్మితకు 38 సంవత్సరాలని, ఆమెకు 15 ఏండ్ల కూతురు, కుమారుడు ఉన్నారని వివరించారు. ఆమె అభిప్రాయాలు ఆమెకు ఉన్నాయని, ఆ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని తెలిపారు. ఆ అంశంపై ఇప్పటికే పీసీసీ, క్రమ శిక్షణ కమిటీకి చెప్పాల్సినదంతా చెప్పామని, వారు ఏం నిర్ణయం తీసుకుంటారో తమకు తెలియదన్నారు. తమకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై పూర్తి స్థాయిలో నమ్మకం ఉందని స్పష్టం చేశారు. తాము కాంగ్రెస్ లోనే ఉంటామని, పార్టీని వీడే ప్రసక్తే లేదని కొండా మురళీ నొక్కి చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో ఎలాంటి చర్చలు జరపలేదని తెలిపారు. డిప్యూటీ సీఎంను కలిసేందుకు వెళ్లగా, రాజగోపాల్ రెడ్డి అక్కడ ఉన్నారని వివరించారు. మరోవైపు తాను కూడా ప్రత్యేకంగా ఈ విషయంపై రాలేదని, ఓ బిల్లు గురించి మాట్లాడేందుకు వచ్చినట్టు చెప్పారు.

## నటుడు జీవీ నారాయణ రావు కన్నుమూత

హైదరాబాద్, ఆగస్టు 25 : ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత జీవీ నారాయణ రావు (73) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. నటి కరాటే కళ్యాణి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. 1953లో జన్మించిన నారాయణ రావు, 1976లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'అంతులేని కథ' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆయన చిరంజీవి నటించిన 'దేవాంతకుడు', 'యముడికి మొగుడు' చిత్రాలను నిర్మించారు. నటనలో సూపర్ స్టార్ రజినీకాంత్ తో బ్యాచ్ మేట్ అయిన జీవీ, చిరంజీవికి అత్యంత సన్నిహితుడిగా ఉండేవారు.



## పేదల ఇండ్ల కోసం నిధులివ్వని కేంద్రం

- అయినా వెనక్కి తగ్గేది లేదు
- మార్చి 31 నాటికి పూర్తయిన ఇండ్లకు చెల్లింపులు
- ఇప్పటికే రూ.185 కోట్లు విడుదల
- 15,475 మందికి చివరి బిల్లులు జమ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 25 : పేదల ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల ఇండ్ల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుందని ఆశతో ఎదురుచూశామని తెలిపారు. కేంద్రం నిధులివ్వకపోయినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. మార్చి 31 వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల చివరి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నా పేదల కోసం రూ.185 కోట్లు విడుదల చేశామని గుర్తుచేశారు. 15,475 మంది లబ్ధిదారుల ఖాతాల్లో చివరి బిల్లులు జమ చేసినట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి



రావాల్సిన నిధుల కోసం ఏడాదిగా ఎదురుచూశామని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఒక్క రూపాయి కూడా కేంద్రం నుంచి విడుదల కాలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2023 వరకు పదేండ్ల పాటు ఇండ్ల నిర్మాణం ఆగిపోవడంతో వాటి కోసం భారీ

## నన్ను తొలగించే అధికారం ట్రంప్‌నకు లేదు

- ఫెడరల్ రిజర్వు గవర్నర్

హైదరాబాద్, ఆగస్టు 25 : తనను తొలగించే అధికారం అధ్యక్షుడు ట్రంప్‌నకు లేదని అమెరికా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ లీసా కుక్ తెలిపారు. వైట్‌హౌస్ నుంచి వస్తున్న బెదిరింపులను ఆమె ఖండించారు. ఆమె మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై జరుగుతున్న కేసు విచారణలో ఉన్నంతకాలం కుక్ తన పదవిలో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈనెల ప్రారంభంలో, వైట్ హౌస్ సహాయకుడు ఒకరు



కుక్‌కు స్పందించడానికి బుధవారం వరకు గడువిచ్చారు. ఫెడ్ వడ్డీ



రేటును వేగంగా తగ్గించడం లేదని ట్రంప్ విమర్శిస్తున్నారు.

# ఆర్టీసీ భూములకు సర్కార్ ఎసరు..

## బస్‌భవన్ వద్దనున్న 9.14 ఎకరాలపై కన్ను

హైదరాబాద్, ఆగస్టు 25 : వందల, వేల కోట్ల రూపాయల విలువైన ఆర్టీసీ భూములను ఒక్కొక్కటిగా తన అధీనంలోకి తెచ్చుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం పావులు కదుపుతున్నది. నెల రోజులుగా ఆర్టీసీ యూనియన్లు, కార్మికులను గుర్తింపు సంఘం ఎన్నికల వైపు మళ్లించి, అడ్డదారిలో ఆర్టీసీ భూములను మాయం చేసేందుకు సిద్ధమైంది. కార్మికులు, నేతలు ఎన్నికల హడావుడిలో ఉండగానే.. ఆర్టీసీ భూముల అంశంపై క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకోవడం, ఆర్టీసీ యాజమాన్యానికి లేఖ రాయడం, ముషీరాబాద్ డిపో-1లోని ఆర్టీసీ క్వార్టర్స్ స్థలాన్ని తీసుకోవడం, దాన్ని నోటిపై చేసినట్టు పత్రికలకు ప్రకటన ఇవ్వడం చకచకా జరిగిపోయాయి. ముషీరాబాద్ పరిధిలోని జమిస్తాన్‌పూర్‌లో ఇప్పటికే పాడుబడి ఉన్న ఆర్టీసీ కార్మికులకు చెందిన కార్వర్ట్స్‌ను పూర్తిగా కూలగొట్టి.. ఆ స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఆ స్థలంలో 480 ప్లాట్లు నిర్మిస్తామని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం.. క్యాబినెట్‌లో స్థలవివాదంపై తీవ్రంగా చర్చించినట్టు తెలిసింది. ప్రస్తుతం ఆ భూముల స్వాధీనంపై ఆర్టీసీ అనుమతి తీసుకున్నదా? లేదా? అనే విషయంపై స్పష్టత రాకుండానే హౌసింగ్ కార్పొరేషన్ పత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారుల సూచన మేరకు జమిస్తాన్‌పూర్ ఆర్టీసీ క్వార్టర్స్‌ను నోటిపై చేశారని సమాచారం. అయితే, ఆర్టీసీ భూముల స్వాధీనంపై న్యాయపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.




ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ఆర్టీసీ ఆస్తులను 9వ షెడ్యూల్ పరిధిలోకి చేర్చారు. ఈ ఆస్తుల విభజన, యాజమాన్యానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం కాలేదు. ఇటీవల బస్‌భవన్‌లో సగం తమకే చెందుతుందంటూ ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు తాళాలు వేసుకొని మరీ వెళ్లారు.

## మల్కాజిగిరి కమిషనరేట్‌లో డ్రోన్ నిఘా



హైదరాబాద్, ఆగస్టు 25 : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలను కట్టడి చేసేందుకు డ్రోన్ కెమెరాలను అస్త్రంగా మలుచుకుంటున్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాలను కట్టడి చేస్తూ అసాంఘిక శక్తులకు చెక్ పెడుతున్నారు. క్షేత్ర స్థాయిలో వాహనాల గస్తీ, విజిబుల్ పోలీసింగ్ తగ్గుతుందనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తుంది. పాత వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలంటూ సూచిస్తున్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో వాహనాలు వెళ్లని చోటకు, పెట్రోలింగ్ చేయలేని ప్రాంతంపై ఈ డ్రోన్ కెమెరాలతో పోలీసులు నిఘాను పెంచుతున్నారు. ఈ డ్రోన్ కెమెరాలతో ఇప్పటి వరకు 20కిపైగా పిటీ కేసులు పోలీసుల నమోదు చేశారు. డ్రోన్లతో వీడియోలు, ఫొటోలు తీస్తూ అసాంఘిక శక్తులపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. గతంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రవేశ పెట్టిన సైకిల్ పెట్రోలింగ్‌ను అటకెక్కించారా? అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు.

# 30 ఏళ్ల నాటి నిర్ణయం ఫలించింది

- వెలిగొండ పూర్తి చేయడంపై

**ఎక్స్‌లో చంద్రబాబు**

అమరావతి,ఆగస్ట్26 :వెలిగొండ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం ప్రాంత రూపురేఖలు మారనున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ 'ఎక్స్' వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని చెప్పారు. 1996 మార్చి 5న వెలిగొండకు శంకుస్థాపన చేసిన తానే.. మూడు దశాబ్దాల తర్వాత ఈనెల 31న ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు శంకుస్థాపన నాటి ఫొటోను ఆయన షేర్ చేశారు. వెలిగొండ ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అం దించడంతో పాటు లక్షలాది మందికి తాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ నెల 31న 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నాం. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చాం. రాయ లసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఫాస్టాగ్ నుంచే ట్రాఫిక్ చలాన్ల వసూలు..

## హైదరాబాద్ పోలీసుల యోచన




హైదరాబాద్, ఆగస్టు 25 : ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి నుంచి జరిమానాలను నేరుగా వారి ఫాస్టాగ్ ఖాతాల నుంచి వసూలు చేసేందుకు హైదరాబాద్ పోలీసులు యోచిస్తున్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ వినూత్న విధానం అమలుచేసే విషయమై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో చర్చిస్తున్నామని, దీనిపై వారి నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉందని తెలిపారు. ఇటీవల సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సున్‌ప్రీత్ సింగ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు, భాగస్వామ్యం, సాంకేతికత ద్వారా సురక్షితమైన రహదారుల నిర్మాణం" అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్యానలిస్ట్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత పటిష్ఠం చేయడమే ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేవలం జరిమానాలు విధించడం వల్ల మాత్రమే వాహనదారుల ప్రవర్తనలో శాశ్వత మార్పు రాకపోవచ్చని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాలలో హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందడంవల్ల ట్రాఫిక్ రద్దీతోపాటు ప్రాణాంతక ప్రమాదాలు కూడా పెరిగాయని సున్‌ప్రీత్ సింగ్ ఆవేదన వ్యక్తంచేశారు. రహదారి భద్రత విషయంలో ప్రభుత్వంతోపాటు పౌరులకూ సమాన బాధ్యత ఉంటుందన్నారు. మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ, లాస్ట్-మైల్ కనెక్టివిటీ, మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వ సంస్థలు, పోలీసులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పౌరుల మధ్య సమన్వయం, భాగస్వామ్యం పెరిగితేనే రహదారి భద్రత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సీఎంకు, మంత్రులకు మధ్య సయోధ్య లేదు





## ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, ఆగస్టు 25 : తెలంగాణలో పాలన ఎంత అస్తవ్యస్థంగా ఉంది.. కేబినెట్‌లోనే ఒకరికొకరి మధ్య సయోధ్య లేదనేది నిన్న ప్రెస్ మీట్ జరిగిన విధానం చూస్తే తెలిసిపోతుందని బీఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి డైరెక్టుగా లండన్ నుంచి వచ్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతిన్నవిషయం మీదనే ప్రెస్ మీట్ పెడితే ముఖ్యమంత్రితో ఉండే కేబినెట్ మంత్రులే మీడియా సమావేశం గురించి ఏ మాత్రం సమాచారం లేకుండా ఉంటున్నరా..? అని ప్రశ్నించారు. ఒకటే సచివాలయం. మరి కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఉన్నారని చెప్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, మీడియా సమావేశం అయిన తర్వాత 10 నిమిషాలకు ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్ పెడుతుంటే కూడా కేబినెట్ సహచర మంత్రులు కూడా ఎవరూ రాని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి నేడు తెలంగాణలో ఉన్నది. అంటే ఒక విషయం మీద కేబినెట్‌లోనే సయోధ్య లేదని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ క్యాబినెట్‌లోనే ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య సయోధ్య లేదు. నిన్న రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో కూర్చున్న 10 నిమిషాల తర్వాత భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చారు.

# రెడ్డి సమాజ హకుల సాధన కోసం నిరసన

## 8న ఇందిరాపార్కు వద్ద దీక్ష

**హరీశ్‌రావును ఆహ్వానించిన రెడ్డి సంఘాల నేతలు**



హైదరాబాద్, ఆగస్టు 25: రెడ్డి సమాజ హకుల సాధన కోసం సెప్టెంబర్ 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్ వద్ద చేపట్టనున్న నిరసన దీక్షకు హాజరుకావాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును రెడ్డి సంఘం నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. రెడ్డి జాగృతి, రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్యవేదికల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి, తమ సమాజ సంక్షేమం, హకుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ ఐక్య పోరాటానికి బీఆర్‌ఎస్ తరఫున సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, నాయకులు బుట్టెంగారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వసూళ్ల ఆరోపణలు..

## మియాపూర్ సర్కిల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సస్పెండ్



హైదరాబాద్, ఆగస్టు 25 :పట్టణ ప్రణాళిక విభాగంలో అక్రమ వ్యవహారాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. మియాపూర్ సర్కిల్ సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ అలియాస్ గడ్డం శ్రీనుపై వేటు పడింది. కంప్యూటర్ ఆపరేటర్ గా విధులలో చేరి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏండ్లుగా తిష్టవేసిన ప్రవీణ్, గతంలో పలుమార్లు బదిలీ అయిన చక్రం తిప్పి ఇక్కడికే చేరాడు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులను మచ్చిక చేసుకుని నిర్మాణదారులను నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. సుమారు రెండు దశాబ్దాలుగా ఇదే విభాగంలో కొనసాగుతూ అక్రమా లకు పాల్పడుతున్నట్లు అనేక ఫిర్యాదులు అధికారుల దృష్టికి వెళ్లాయి. ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి నివేదికను సమర్పించారు. నివేదిక ఆధారంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారా యణ అమిత్ చర్యలు తీసుకున్నారు. ప్రవీణ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటుగా అతడు చేరిన ఏజెన్సీ నుంచి సైతం తొలగించాలంటూ లేఖ రాశారు. అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.

# పునరుత్పాదక ఇంధన రంగంలో ముందుంటాం

- ఎపిలో సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం
- హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్‌కు శంకుస్థాపప
- పవన్ విద్యుత్‌లో పలువురికి ఉద్యోగావకాశాలు: లోకేశ్ వెల్లడి

అనంతపురం,ఆగస్ట్26 :ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో సుజ్లాన్ గ్రూప్ చేపడుతున్న ప్రాజెక్టుల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. రాష్ట్రంలో అదనంగా 1.3 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి సుజ్లాన్ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందని నారా లోకేష్ వెల్లడించారు. ఉరుకొండ వద్ద ఉన్న బ్లేడ్ల తయారీ యూనిట్ విస్తరణతో పాటు కొత్త ప్రాజెక్టుల ద్వారా దాదాపు 4,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నా యని తెలిపారు. 2016లో ప్రారంభమైన అనంతపురం సుజ్లాన్ ప్లాంట్ ద్వారా ఇప్పటికే సుమారు 2,000 మందికి ఉపాధి లభించిందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో దాదాపు 70 శాతం మంది స్థానిక యువత ఉండటం సంతోషకరమన్నారు. స్థానిక ఐటీఐలను దత్తత తీసుకుని శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. సుజ్లాన్ సంస్థ వర్క్‌ఫోర్స్‌లో 40 శాతం మంది మహిళలు ఉండటం అభినందనీయమని నారా లోకేష్ అన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెరగడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని తెలిపారు. పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులతో నెలవారీ సమావేశాలు నిర్వహించి పరిశ్రమలకు ఎదురయ్యే సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక అడ్వైజరీ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. పెట్టుబడులు ఆలస్యం కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగానికి అనుకూలమైన వాతావరణా న్ని మరింత బలోపేతం చేసి భారీ పెట్టుబడులను ఆకర్షించడం తో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారా లోకేష్ పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఏర్పా టును ప్రోత్సహిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కణెకల్లు మండలం హులికె రలో సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు.

# బోయినిపల్లి మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటన

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువీన్ యాదవ్**



హైదరాబాద్, ఆగస్టు 25: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఎస్.ఐ.ఆర్ నిర్వహించే ప్రత్యేక గ్రామ సభ సమస్యల చర్చా వేదికలో ఉదయం 10:30 గ్రామసభ కార్యక్రమంలో పాల్గొంటారని,అలాగే శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) నిండిన నేపథ్యంలో, వర్ధవెల్లి గ్రామం వద్ద గల ప్రసిద్ధ శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ మార్గం నీటితో నిండిపోవడంతో భక్తులకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉదయం 11:30 నిమిషాలకు విచ్చేసి లాంచీ (బోటు) సర్వీస్‌ను పునఃప్రారంభిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మన బోయిన సువిన్ యాదవ్ తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సువిన్ యాదవ్ కోరారు.

# మూసీ బాధితుల ఆగ్రహం

- భూములు గుంజుకునేందుకు సర్కార్ కుట్ర
- సుందరీకరణపై కాంగ్రెస్ ఏకపక్ష వైఖరి
- ప్రజాభిప్రాయ సేకరణలో ప్రశ్నల వర్షం
- అధికారుల తీరును నిరసిస్తూ సమావేశం బహిష్కరణ



హైదరాబాద్, ఆగస్టు 25: ఆస్తులను కోల్పోతున్న వారికి పరిహారం విషయంలో ఎంఆర్‌డీసీఎల్ రోజుకో తీరుగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ చట్టం-2013 ప్రకారం ప్రభుత్వ విలువకు మూడింతలు పరిహారం చెల్లిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కానీ దర్గా ఖలీజ్‌ఖాన్ గ్రామస్తులకు ప్రభుత్వ ధరకు రెండింతలు చెల్లిస్తామని చెబుతున్నారు. దర్గా ఖలీజ్‌ఖాన్ ప్రాంతంలో ఎకరానికి ప్రభుత్వ ధర రూ.82 లక్షలు ఉన్నదని.. దాని ప్రకారంగా రెండింతలు చేస్తూ రూ.1.64 కోట్లు చెల్లిస్తామని తెలిపారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ఎకరానికి రూ.40 కోట్లుందని భూ యజమానులు చెబుతున్నారు. దానికి రెండింతలు కాకున్నా మార్కెట్ ధర ప్రకారమైనా చెల్లిస్తే తమ భూములను మూసీ ప్రాజెక్టుకు ఇస్తామని అంటున్నారు. టీడీఆర్, పరిహారంపై అడిగిన ప్రశ్నలకు ఎంఆర్‌డీసీఎల్ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. కేవలం వారు చెప్పాలనుకున్నదే చెప్పి వెళ్లిపోతున్నారని.. అభిప్రాయ సేకరణ అని పిలిచి తమ విన్నపాలు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.

# (మొదటిపేజీ తరువాయి)

## 22ఏతో కమీషన్ల దందా..

ఏ ఉద్దేశంతో ప్రభుత్వం ఈ 22ఏ ఆంక్షలను తీసుకొచ్చింది? ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, రవాణా, ఉద్యోగాలు, రైతుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వం.. వాటిని గాలికొదిలేసి కేవలం భూముల చుట్టూ ఎందుకు తిరుగుతున్నదని సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలే కేంద్రంగా పరిపాలన సాగిందని, కానీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేవలం భూములే కేంద్రంగా పరిపాలన సాగుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ ఆలోచనలన్నీ ప్రజల సంక్షేమం, కల్యాణలక్ష్మి, అసరా పెన్షన్లు, బస్తీ దవాఖానలు, 24గంటల ఉచిత కరెంట్, తాగునీటి చుట్టూ తిరిగితే.. రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ కేవలం భూములను అమ్ముకోవడం చుట్టూనే తిరుగుతున్నాయని అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల హయాంలో హౌసింగ్‌బోర్డుకు చెందిన ఒక గజం భూమిని కూడా అమ్మకానికి పెట్టలేదని, కానీ రేవంత్ రాగానే సుమారు రూ.30వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను తెగనమ్మేశారని ఆరోపించారు. నాడు కేసీఆర్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగి ఎన్నో ఐటీ కంపెనీలు, పెట్టుబడులు తరలివచ్చాయని, ఇవాళ రేవంత్ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాలతో ఆ ఇమేజ్ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని హరీశ్‌రావు దుమ్మెత్తిపోశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో రూపాయి పెట్టుబడి పెట్టే ధైర్యం చేయడం లేదని చెప్పారు. మొన్న మలాజిగిరి, మేడ్చల్, నిన్న కుత్బుల్లాపూర్, ఇవాళ కూకట్‌పల్లి.. ఎకడికి వెళ్లినా వేలాది మంది 22ఏ బాధితులు తమ ఆవేదన వెళ్లగకుతున్నారని పేర్కొన్నారు.

## నేపాల్‌లో జలవిలయం



అవకాశమున్నట్టు తెలుస్తున్నది. గల్లంతైన వారిలో 133 మంది భారతీయులున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. నేపాల్ పర్యాటక బోర్డు విడుదల చేసిన ప్రాథమిక జాబితా ప్రకారం 291 మంది విదేశీయులు, 193 మంది నేపాల్ జాతీయులు సహా 384 మంది పర్యాటకులు ఆకస్మిక వరదల్లో గల్లంతయ్యారు. వీరిలో 133 మంది భారతీయ పర్యాటకులు, 37 మంది ప్రవాస భారతీయ పర్యాటకులు ఉన్నారు. ఈ జాబితాలో అమెరికా, మలేషియా, బ్రిటన్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్‌కు చెందిన వారు కూడా ఉన్నారు. ఈ జాబితా ప్రాథమికమైనదని, ట్రావెల్ ఏజెన్సీలు, గైడ్‌లు, స్థానిక అధికారులు, భద్రతా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ దీనిని ధ్రువీకరిస్తున్నామని పర్యాటక బోర్డు తెలిపింది. సంప్రదించడానికి వీలుపడని వారిలో అధిక సంఖ్యలో కైలాశ్ మానసరోవర్ యాత్ర కోసం టిబెట్‌కు వెళుతున్న యాత్రికులు ఉన్నారని అధికారులు భావిస్తున్నారు. ఖాట్మండుకు చెందిన టచ్ కైలాశ్ ట్రావెల్స్ అండ్ టూర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బాషు కుమార్ అధికారి మాట్లాడుతూ 93 మంది నేపాలీలతో సహా మొత్తం 390 మంది యాత్రికులు బుధవారం సరిహద్దు దాటాల్సి ఉందని తెలిపారు. టిబెట్‌లో బుధవారం 8.37 గంటలకు సంభవించిన భూకంపం కారణంగానే ఆకస్మిక వరదలు సంభవించినట్టు నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనల్ పార్లమెంట్‌కు తెలిపారు. భూకంపం కారణంగా వచ్చిన ప్రకంపనల వల్ల మంచుకొండు విరిగిపడ్డాయని, దీంతో వరద పోటెత్తిందని వివరించారు. ఆ వరద భోటే కోశీ నదిలో కలిసి టిబెట్‌కు సరిహద్దున ఉన్న రసువా, ధాడింగ్ జిల్లాలను ముంచెత్తిందని తెలిపారు. అదేసమయంలో టిబెట్ సరిహద్దు వెంబడి ఉన్న లెండే నదిలో కొండచరియలు విరిగిపడటంతో నీటి మట్టం పెరిగి, ఆ నీరు కూడా భోటే కోశీ నదిలో చేరి దిగువనున్న త్రిశూలి నదిలోకి ప్రవేశించిందని జాతీయ విపత్తు నివారణ యాజమాన్యం సంస్థ వివరించింది. ఈ మూడు నదుల నీరు దాదాపు ఆరు జిల్లాలను కకావికలం చేసిందని తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు భీతిగొలుపుతున్నాయి. రాత్రి 10 గంటల సమయానికి 95 మృతదేహాలు లభ్యమయ్యాయని, మరో 500 మంది ఆచూకీ తెలియడం లేదని నేపాల్ ప్రభుత్వం వెల్లడించింది. కన్ని పట్టణాల్లో వరదతో కొట్టుకొచ్చిన బురద, మట్టి భవనాలను సగం వరకు ముంచెత్తింది. అంతా నిమిషాల వ్యవధిలో చూస్తుండగానే జరిగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు కన్నీరుమున్నీరయ్యారు. పెద్ద పెద్ద భవనాలు, బహుళ అంతస్తులు, బస్టాండ్లు, వేల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ విపత్కర సమయంలో నేపాల్ ప్రజలు భారత ప్రభుత్వం సంఘీభావం తెలుపుతున్నట్టు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో మాట్లాడారు. భారత్ నుంచి ఇప్పటికే సహాయ సామగ్రిని తరలించినట్టు తెలిపారు. నీటిలో కొట్టుకుపోయిన వారిలో ఈషా ఫౌండేషన్‌కు చెందిన 77 మంది ఉన్నట్టు జగ్గీ వాసుదేవ్ తెలిపారు. నేపాల్ వెళ్లిన హైదరాబాద్, కర్నూలుకు చెందిన సుమారు 300 మంది సురక్షితంగా ఉన్నట్టు తెలియవచ్చింది.

## సాగర్‌పై ఏపీ దౌర్జన్యం

వచ్చినట్టు తెలుస్తున్నది. వీరు కుడికాలువకు హెడ్ రెగ్యులేటరీ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు అక్కడ ఉన్న డ్యామ్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అయితే కేఆర్ఎంబీ అనుమతులున్నాయా అని ప్రశ్నించగా లేవని, అవసరం కూడా లేదన్నట్టు నిర్లక్ష్యంగా బదు లిచ్చారు. ఇదే సమాచారాన్ని ప్రాజెక్టు సీఈకి, ఇతర అధికారులకు డ్యామ్ సిబ్బంది తెలిపారు. దీంతో హెడ్ రెగ్యులేటరీ నుంచి నేరుగా కుడి కాలువకు నీ టిని విడుదల చేయకుండా వెనుదిరిగారు. ఆ తర్వా త ఎప్పటిలాగే తమ దౌర్జన్యాన్ని ప్రదర్శించారు. సా గర్ రైట్‌బ్యాంక్ వైపు డ్యామ్ దిగువన ఉన్న కుడికాల్వ మీద విద్యుదుత్పత్తి కేంద్రానికి ఏపీ ఇరిగేషన్ అధికారులు చేరుకున్నారు. అక్కడి నుంచి కుడికాలు వ గేట్లను ఆపరేట్ చేస్తూ పవర్ జనరేషన్ కోసం స్విచ్ ఆన్ చేసి గేట్లు ఎత్తారు. దీంతో కరెంటు ఉత్పత్తి ద్వారా 2వేల క్యూసెక్కుల నీటిని కుడికాలువలోకి వి డుదల చేశారు. వాస్తవానికి నాగార్జునసాగర్‌లో 530 అడుగులకు పైన ఉంటేనే కుడి కాలువ ద్వారా, 548 అడుగులకు పైగా ఉంటే ఎడమకాల్వ ద్వారా విద్యుదుత్పతికి అవకాశం ఉన్నది. బుధవారం ఉ దయం 9గంటలకు నీటిమట్టం 536.30 అడుగులుగా నమోదైంది. దీంతో ఏపీ అధికారులు పవర్ జనరేషన్ పేరుతో కుడికాలువకు 2053 క్యూసెక్కుల ను అక్రమంగా తరలించడం మొదలుపెట్టారు. దీన్ని క్రమంగా పెంచనున్నట్టు సమాచారం. డ్యామ్ పూర్తిగా సీఆర్‌పీఎఫ్ ఆధీనంలో ఉన్నా సరే.. నీటి చౌర్యానికి దిగడం కలకలం రేపుతున్నది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## డిమాండ్‌కు తగ్గట్టుగా బొగ్గు ఉత్పత్తి

బొగ్గు తవ్వకాలతో పాటు కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ చేయాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ మినరల్స్, బొగ్గు గనులకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని వేలం ప్రక్రియల్లో పాల్గొనాలన్నారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని భట్టి చెప్పారు. సమావేశంలో సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్ల కోసం నిధులివ్వని కేంద్రం

ఎత్తున డిమాండ్ ఉందని, ఆ మేరకు వాటిని మంజూరు చేయాలని అనేకసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు గుర్తుచేశారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయనే నమ్మకంతోనే ఇప్పటి వరకు పూర్తయిన ఇండ్లకు సంబంధించిన చివరి బిల్లుల చెల్లింపును తాత్కాలికంగా నిలిపేసినట్టు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేశారని తెలిపారు.. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చిన సందర్భంలోనూ, రెండు వారాల క్రితం పార్లమెంటు సభ్యులతో కలిసి తాను స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. అయినప్పటికీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. బిల్లులు కోసం పేదలు ఎదురుచూస్తుంటే ఊరుకోలేమని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి వెల్లడించారు. మార్చి 31వ తేదీ నాటికి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు చివరి బిల్లుల మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో గురువారం నాడు జమ అవుతాయని తెలిపారు. మిగిలిన వారికి కూడా విడతల వారీగా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించే లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించారని, సెప్టెంబర్ 15లోగా వాటికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.

# ఎథిక్స్ కమిటీ పేరిట కక్ష సాధింపు..

- పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- బడివే అన్న సీఎం రేవంత్‌రెడ్డికి ఇది వర్తించదా?
- బూతులు మాట్లాడిన దానంపై చర్యలుండవా?
- సామేల్ వ్యాఖ్యలు కమిటీ పరిధిలోకి రావా?
- అధికారపక్షానికో న్యాయం.. విపక్షానికి మరోటా?
- సర్కార్‌పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ఫైర్



హైదరాబాద్, ఆగస్టు 25: 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నది' అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళ్లున్నరు.. బోర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'అరేయ్ తోలుతీస్తా, బయట తిరుగనివ్వను' అని దానం నాగేందర్, 'పరికత్తులు లేస్తే మీ తలలు తెగుతయ్.. కత్తులతో కోలాటమాడుతా' అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా? అని సూటిగా ప్రశ్నించారు. వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అనిల్‌జాదవ్, ముఠా గోపాల్, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎంపీ బాల్క సుమన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధింపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశిక్ ఆక్షేపించారని తెలిపారు. ఫిరాయింపుదారులను ప్రశ్నించకుండా ఉండేందుకే కౌశిక్‌రెడ్డిపై ఎథిక్స్ కమిటీ ముసుగులో కుతంత్రానికి దిగుతున్నారని ధ్వజమెత్తారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటామని సంకేతాలివ్వడం ఆక్షేపణీయమన్నారు. ఎథిక్స్ విషయంలో అధికార కాంగ్రెస్‌కు ఓ న్యాయం.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు మరో న్యాయమా? అని నిగ్గదీశారు. చట్టసభల్లో హుందాగా వ్యవహరించాల్సిన సీఎం, వీధిరౌడీలా బజారు భాష ఉపయోగించారని, హోంమంత్రిగా పనిచేసిన సబితాఇంద్రారెడ్డిని ఉద్దేశించి.. ఆమె మాటలు విన్నవారు జూబ్లీ బస్‌స్టాండ్‌లో బిచ్చం అడుక్కోవాల్సి ఉంటుందని అవమానించిన విషయాలను ఉటంకించారు. ఎథిక్స్ కమిటీకి చిత్తశుద్ధి ఉంటే నోటికొచ్చినట్టు మాట్లాడిన సీఎంను ముందుగా పిలువాలని డిమాండ్ చేశారు.


# ఏపీ జలదోపిడీని అడ్డుకునే సోయి లేదా?



- మన రైతును ఆదుకోవాలనే ధ్యాసేది?
- బీఆర్ఎస్ నేత నర్సింహారెడ్డి ఆగ్రహం
- సాగునీటి కోసం హుజూర్‌నగర్, నేరేడుచర్లలో రైతుల మహా ధర్నా

నేరేడుచర్ల, ఆగస్టు 26 : పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ జలదోపిడీ చేస్తున్నా రేవంత్ ప్రభుత్వానికి పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ హు జూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటె ద్దు నర్సింహారెడ్డి ఆరోపించారు. నాగార్జునసాగర్ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, నేరేడుచర్లలో రైతు మహాధర్నా చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులతోపాటు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నే రేడుచర్ల చౌరస్తాలో నిర్వహించిన రైతు ధర్నాలో గరిడేపల్లి, పాలకవీడు, నేరేడుచర్ల మండలాలకు చెందిన రైతులు, హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ధర్నాలో మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపా లెం, హుజూర్‌నగర్ మండలాలకు చెందిన రైతు లు పాల్గొన్నారు. ఆంధ్రా జల దోపిడీని అరికట్టాలని, సాగర్ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, సారే కావాలని, కారే రావాలని పెద్ద ఎత్తున నినదించారు. ఆయా కార్యక్రమాల్లో ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మిగులు జలాలను మాత్రమే వాడుకోవాలని నిబంధనలు ఉన్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వరద నీటిని మొత్తం తెలంగాణకు రాకుండా అక్రమంగా తరలించుకుపోతున్నదని మండిపడ్డారు. ఆంధ్రా సర్కార్ 30 రోజుల్లో కనీసం 40 టీఎంసీల నీటిని అక్రమంగా తరలించుకుపోతే తెలంగాణకు కేవలం 9 టీఎంసీల నీటిని మాత్రమే విడుదల చేశారని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ ఉన్న సమయంలో తెలంగాణలోని రైతులు సుఖసంతోషాలతో జీవించారని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గోస పడుతున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనాలను పట్టించుకోకుండా తెలంగాణ అస్థిత్వాన్ని ఏపీ సీఎం చంద్రబాబుకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. సాగర్ నీరు వస్తుందనే నమ్మకంతో ముందస్తుగా బోర్లు, బావుల కింద నాట్లు వేసిన రైతులు సరిపడా నీరు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# ట్రాఫిక్ చలాన్ల ఆటోడెబిట్ రాజ్యాంగ విరుద్ధం



- సర్కార్ యోచనను వెనక్కి తీసుకోవాలి
- ప్రజల హక్కులు కాలరాయడం తగదు
- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 25: ప్రజల బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా ట్రాఫిక్ చలాన్లను ఆటో డెబిట్ విధానంలో వసూలు చేయాలని యోచించడం రాజ్యాంగ విరుద్ధమని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ట్రాఫిక్ నిబంధనల అమలు ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, చట్టబద్ధమైన ప్రక్రియలను పక్కన పెట్టి పౌరుల ఖాతాల నుంచి తీసుకోవడం సమర్థనీయం కాదని తెలిపారు. చలాన్ అనేది కేవలం ఒక ఆరోపణ మాత్రమే తప్ప, నేర నిర్ధారణ కాదని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికీ వివరణ ఇచ్చే, అప్పీల్ చేసుకొనే, కోర్టును ఆశ్రయించే ప్రాథమిక హకులు ఉంటాయని ఆయన గుర్తుచేశారు. నేరం రుజువు కాకముందే శిక్ష విధించే విధానం ప్రజాస్వామ్య సూత్రాలను కాలరాసినట్టేనని మండిపడ్డారు. ఆర్టికల్ 21, 300 ఏ ఉల్లంఘనభారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఆర్టికల్ 21 (జీవన హకు), ఆర్టికల్ 300 ఏ(ఆస్తి హకు)లను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నదని శ్రవణ్ పేర్కొన్నారు. ప్రజల ఖాతాల్లో ఉన్న సొమ్ము వారి వ్యక్తిగత ఆస్తి అని, కోర్టు ఆదేశాలు, స్పష్టమైన చట్టబద్ధత లేకుండా ప్రభుత్వం ఆ డబ్బును స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. ఆర్‌బీఐ నిబంధనలు, బ్యాంకింగ్ చట్టాల ప్రకారం ఖాతాదారుడి స్పష్టమైన అనుమతి లేదా కోర్టు ఆదేశం లేకుండా డబ్బును డెబిట్ చేయడం ముమ్మాటికీ అక్రమమని తెలిపారు. సుప్రీంకోర్టు పుట్టస్వామి తీర్పు ప్రకారం గోప్యతా హకుకు కూడా ఇది భంగం కలిగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోటారు వాహనాల చట్టం సెక్షన్ 200 ప్రకారం చలాన్ చెల్లించాలా?, కోర్టులో సవాలు చేయా? అనే హకు పౌరుడిదేనని పునరుద్ఘాటించారు. ఆటో డెబిట్ విధానాన్ని అమలు చేస్తే అది ఒక అధికారిక దోపిడీ(లైసెన్స్‌డ్ ఎక్స్‌టార్షన్)గా మారే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఈ దుర్మార్గమైన ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



హైదరాబాద్, ఆగస్టు 25: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన రామోజి రాజేష్, తండ్రి శ్రీనివాస్, వయస్సు 23 సంవత్సరాలు, హిమజ జువెలరీ షాప్ నిర్వహిస్తూ జీవిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన స్నేహితుడి వద్ద గంజాయి కొనుగోలు చేసి, తాను మరియు తన స్నేహితులు వినియోగించిన అనంతరం మిగిలిన గంజాయిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని ఎస్సై ఎన్. రమేష్ తెలిపారు. సమాచారం మేరకు రాజన్నపేట గ్రామంలోని హిమజ జువెలరీ షాప్ వద్ద రామోజి రాజేష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్. రమేష్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. యువత మాదకద్ర వ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా లేదా అక్రమంగా రవాణా చేస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎన్. రమేష్ హెచ్చరించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# నత్తనడకన సబ్సిడీ రుణాల పథకం

- దరఖాస్తులు 80 వేలు.. మంజూరు చేసింది 10,497 యూనిట్లే
- ఇదీ ఎస్సీ కార్పొరేషన్ పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 25: రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన సబ్సిడీ రుణాల పథకం ఆశించిన రీతిలో ముందుకు సాగడం లేదు. గత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం అమలు కోసం రూ.863 కోట్లతో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన యాక్షన్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. 6 నెలల క్రితమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా రాష్ట్రవ్యాప్తంగా 80,089 మంది ఎస్సీ యువత దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో ఎంపీడీవోలు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో 7,326 దరఖాస్తులను ఎంపిక చేసి, బ్యాంకులకు పంపారు. అందులో బ్యాంకులు 5,389 దరఖాస్తులను (51.34 శాతం) మాత్రమే ఆమోదించాయి. ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం యూనిట్లను మంజూరు చేయకుండా పెండింగ్‌లో పెట్టడంతో వారు నెలల తరబడి ఎదురుచూస్తున్నారు.

# మూసీ బాధితుల ఆగ్రహం

- భూములు గుంజుకునేందుకు సర్కార్ కుట్ర
- సుందరీకరణపై కాంగ్రెస్ ఏకపక్ష వైఖరి
- ప్రజాభిప్రాయ సేకరణలో ప్రశ్నల వర్షం
- అధికారుల తీరును నిరసిస్తూ సమావేశం బహిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 25: ఆస్తులను కోల్పోతున్న వారికి పరిహారం విషయంలో ఎంఆర్‌డీసీఎల్ రోజుకో తీరుగా వ్యవహరిస్తున్నది. భూసేకరణ చట్టం-2013 ప్రకారం ప్రభుత్వ విలువకు మూడింతలు పరిహారం చెల్లిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కానీ దర్గా ఖలీజ్‌ఖాన్ గ్రామస్తులకు ప్రభుత్వ ధరకు రెండింతలు చెల్లిస్తామని చెబుతున్నారు. దర్గా ఖలీజ్‌ఖాన్ ప్రాంతంలో ఎకరానికి ప్రభుత్వ ధర రూ.82లక్షలుఉన్నదని..దానిప్రకారంగారెండింతలుచేస్తూ రూ.1.64 కోట్లు చెల్లిస్తామని తెలిపారు. ఇప్పుడున్న మార్కెట్ ధర ఎకరానికి రూ.40 కోట్లుందని భూ యజమానులు చెబుతున్నారు. దానికి రెండింతలు కాకున్నా మర్కెట్ ధర ప్రకారమైనా చెల్లిస్తే తమ భూములను మూసీ ప్రాజెక్టుకు ఇస్తామని అంటున్నారు. టీడీఆర్, పరిహారంపై అడిగిన ప్రశ్నలకు ఎంఆర్‌డీసీఎల్ అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. కేవలం వారు చెప్పాలనుకున్నదే చెప్పి వెళ్లిపోతున్నారని.. అభిప్రాయ సేకరణ అనిపిలిచితమవిన్నపాలుపట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.

# సంపాదకీయం

# ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం !

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యాయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు.యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణశైలి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవడానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

**జనగణనలో కులగణన విధానం సరిగా లేదు**

**ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు**

**ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ**





న్యూఢిల్లీ,ఆగస్టు 26 : జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# ఎపిలో జూడాల సమ్మె విరమణ



- **హైకోర్టుకు వివరించిన జూనియర్లు**
- **జూడాలకు న్యాయం చేస్తామన్న మంత్రి సత్యకుమార్**

అమరావతి,ఆగస్ట్25 : ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ వైద్యులు సమ్మెను విరమించారు. ఈ విషయాన్ని జూడాలు.. హైకోర్టుకు నివేదించారు. తమ డిమాండ్లను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు హైకోర్టును అభ్యర్థించారు. జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. జూడాలు సమ్మె విరమిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలియజేశారు. అదే సమయంలో తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోర్టును కోరారు. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించే అంశంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో ఏపీలో జూనియర్ వైద్యుల సమ్మెకు ప్రస్తుతానికి తెరపడినట్లైంది. ఇదిలావుంటే జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. జూడాల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. చర్చల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జూడాల స్టైఫండ్ పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. హైకోర్టు సూచనల మేరకు ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండ్యన్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుందని వివరించారు. ఒకటి, రెండు రోజుల్లో జూడా ప్రతినిధులతో ఈ కమిటీ సమావేశం అవుతుందన్నారు. అయితే తెలంగాణలో స్టైఫండ్ అధికంగానే ఉందని.. ఇతర దక్షిణాది రాష్ట్రాల స్టైఫండ్‌లతో కూడా పోల్చి ఓ నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అయితే రిటైర్మెంట్ వయసు పెంపుపై తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. జూడాల అభ్యంతరాల నేపథ్యంలో రిటైర్మెంట్ అంశంపై పునఃపరిశీలన చేస్తామని చెప్పారు. నాన్ క్లినికల్ పోస్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ నియామకాలపైనా కూడా సమీక్ష చేస్తామని ప్రకటించారు. ఎన్ఎంసీ మార్గదర్శకాల మేరకే నోటిఫికేషన్లు జారీ చేశామని మంత్రి సత్యకుమార్ వివరించారు. రాష్ట్రంలో 9,500 మంది జూడాలు కీలక వైద్య సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సమ్మె విరమించిన జూడాలకు ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్టులు

**మాదక ద్రవ్యాలు**

**వినియోగంచకుండా ఆంక్షలు**

**టెస్ట్ వ్యవహారాలను పరిశీలిస్తున్న డిజిసి**

**కేంద్ర విమానయాన**

**శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**




న్యూఢిల్లీ,ఆగస్టు 26 : ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులునిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. విమాన సంస్థల ఆపరేషనల్ ప్రభావం కూడా దెబ్బతినకుండా ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటిస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# బిసిలపై జగన్‌ది కపట ప్రేమ

- **అవసరం కోసం వాడుకుని వదిసేసే రకం :యనమల**



అమరావతి,ఆగస్ట్26 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను ఆయన మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం యనమల ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్ విధానం రెండు రకాలుగా ఉంటుందని అన్నారు. ఒకటి, బలహీన వర్గాలను ముఖ్యంగా బీసీలను బలిపశువులను చేయడం, రెండవది, మద్యం కుంభకోణం వంటి అవినీతి వ్యవహారాల నుంచి తనను తాను రక్షించుకోవడానికి తన పార్టీలోని బీసీ నాయకులను నేర లేదా అవినీతి కేసుల్లో ఇరికించడమని యనమల ఆరోపించారు. బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా సాధికారత సాధించాలని జగన్, వైసీపీ ఎప్పుడూ కోరుకోలేదని చెప్పారు. బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో వారికి టీడీపీ మాత్రమే అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలే టీడీపీకి వెన్నుముకగా నిలిచారని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

- **ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ**
- **ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు**
- **చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల**



వాషింగ్టన్,ఆగస్టు 25 : ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమె రికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుం డా.. అమెరికన్లను నియమించు కోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# రాజన్న గోశాలలో ఇక కట్టుదిట్టమైన సంరక్షణ



**-చిన్న కోడెలు వద్దు.. ఏడాది వయసు తర్వాతే సమర్పించండి**

**-కోడెల మృతిపై సమగ్ర విచారణ.. తప్పిదమైతే చర్యలు.**

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ,వేములవాడ:**

రాజన్న ఆలయానికి భక్తులు సమర్పించే కోడెలు, ఆవుల సంరక్షణ కోసం గోశాలను మరింత పటిష్టం చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గోశాలను సందర్శించి ఇటీవల ఐదు కోడెలు మృతి చెందిన ఘటనపై గోశాల నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు, పశువైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న వయసు కోడెలను దూర ప్రాంతాల నుంచి తీసుకురావడం, వాతావరణ మార్పులు, వ్యాధుల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. భక్తులు మొక్కు చెల్లింపు కోసం పాలు మరవని చిన్న కోడెలను సమర్పించకుండా, కనీసం ఏడాది వయసు వచ్చిన తర్వాత సమర్పించాలని సూచించారు.గోశాలకు కొత్తగా వచ్చే కోడెలను 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచి, వయసు ఆధారంగా గ్రేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న, పెద్ద కోడెలను వేర్వేరుగా ఉంచడంతో పాటు పరస్పరం ఎగబడటం, పొడుచుకోవడం వల్ల గాయాలు కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గోశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఇటీవల కోడెల మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని, మానవ తప్పిదం లేదా అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

**40 ఎకరాల్లో ఆధునిక గోశాల**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడలో ఆధునిక పద్ధతుల్లో నూతన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలాన్ని సేకరించి, క్యాబినెట్ ఆమోదం కూడా పొందినట్లు తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించి, వీలైనంత త్వరగా నూతన గోశాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు .

ప్రస్తుత గోశాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భక్తులు సమర్పించే కోడెలను సక్రమంగా సంరక్షించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాలు ఇవ్వలేని ఆవులను కూడా కొందరు భక్తులు ఆలయంలో వదిలేస్తున్నారని, వాటి సంరక్షణకు కూడా తగిన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని కోడెల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా ప్రభుత్వం, దేవాదాయ, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# లక్ష్మి మృతికి బాధ్యులు ఎవరు..?

**కూలిపోయే ఇళ్లను గుర్తించడంలో అధికారుల వైఫల్యమా..?**

**పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలి**

**విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి**



**బలగం టీవీ,కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో గుమ్మడి లక్ష్మి మృతి అత్యంత విషాదకరమైన ఘటన. ప్రమాదకరంగా ఉన్న ఇల్లు కూలడంతో ఆమె ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రమాదకర స్థితిలో ఉన్న ఇల్లు ముందుగానే అధికారుల దృష్టికి వచ్చిందా..? సంబంధిత శాఖలకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదా..? లేక ఆ ఇంటి పరిస్థితిపై అధికారులకు ఎలాంటి సమాచారం లేదా..? అనే అంశాలను విచారణలో తేల్చాల్సిన అవసరం ఉంది.

**కూలిపోయే ఇళ్లను గుర్తించలేదా..?**

గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన, ప్రమాదకరంగా మారిన ఇళ్లను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం స్థానిక పరిపాలనా వ్యవస్థలో కీలక బాధ్యత. మామిడిపల్లి ఘటనలో ప్రమాదకరంగా ఉన్న ఇంటిని పంచాయతీ సిబ్బంది ముందుగానే గుర్తించారా..? ఆ ఇంటిని పరిశీలించారా..? నివాసితులకు హెచ్చరికలు జారీ చేశారా..? అనే అంశాలపై విచారణ జరపాలి. విధుల్లో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**రెవెన్యూ అధికారుల పాత్రపై విచారణ**

ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న నివాస ప్రాంతాలపై గతంలో ఏమైనా ఫిర్యాదులు లేదా సమాచారం రెవెన్యూ అధికారులకు అందిందా..? అందితే ఎలాంటి చర్యలు తీసుకున్నారు..? అనే అంశాలను కూడా విచారణలో భాగంగా పరిశీలించాలి. ఏ అధికారి తప్పు చేశారనే విషయాన్ని ముందుగానే నిర్ధారించకుండా రికార్డులు, ఫిర్యాదులు, వాస్తవ పరిస్థితుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

ఒక నిండు ప్రాణం కోల్పోయిన తర్వాత బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టుకోవడం కాకుండా ఘటనకు దారితీసిన ప్రతి అంశాన్ని లోతుగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, ముందస్తు హెచ్చరికలను పట్టించుకోకపోవడం, ప్రమాదకర భవనాన్ని గుర్తించడంలో వైఫల్యం లేదా సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వంటి అంశాలు విచారణలో నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి**

లక్ష్మి మృతి ఒక కుటుంబ విషాదంగా మాత్రమే మిగిలిపోకూడదని ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను ముందుగానే గుర్తించి, వాటిలో నివసిస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేయడంతో పాటు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లక్ష్మి మృతికి అసలు కారణాలను పారదర్శకంగా వెలుగులోకి తెచ్చి, బాధ్యత ఎవరిదో నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సిరిసిల్లలో ఉద్యోగుల మహా ధర్నాకు పిలుపు..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 27న సిరిసిల్లలో నిర్వహించనున్న మహా ధర్నాకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీజీ జేఏసీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించేందుకు అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు టీజీ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు.బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, టీజీవో , టీ ఎన్జీవో నాయకులు పాల్గొని, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు,పిఆర్ సి , ఆరు డీఏల బకాయిలు, హెల్త్ కార్డులు, పాత పెన్షన్ విధానం తదితర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై నాయకులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు, డీఏలు,పిఆర్ సి

తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గాజుల సుదర్శన్, బి. సాగర్, మొహమ్మద్ రియాజ్, శేఖర్, జీ. శ్రీనివాస్‌రావు, సుధాకర్‌రెడ్డి, రామనాథ్‌రెడ్డి, రాజలింగం, వి. తిరుపతి, మహేందర్‌రావు, బి. నారాయణ, జె. రాజు, మొగిలి లక్ష్మణ్, కే. రాజు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బలరాం తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్‌ఫోన్ తెలియని రైతుల పరిస్థితి ఏంటి..?



**-యాప్‌తో యూరియా ఇవ్వడం కాదు.. రైతుల కష్టాలు తీర్చండి**

**-నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**బలగం టీవీ,ముస్తాబాద్:**

యూరియా కావాలంటే యాప్‌లో నమోదు చేసుకోవాలని,అధికారులుచెబుతున్నప్పటికీ,స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని రైతుల పరిస్థితి ఏంటని నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ యూరియా కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానం స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులకు కొత్త సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి ఫోన్లతో ప్రయత్నిస్తున్నా, అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులోకి రావడం లేదని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వినియోగంపై పూర్తి అవగాహన లేదని, కొందరి వద్ద స్మార్ట్‌ఫోన్లు కూడా లేవని తెలిపారు. యాప్‌లో ఎలా నమోదు చేసుకోవాలి,స్టాక్ ఎలా తెలుసుకోవాలి,బుకింగ్ ఎలా చేయాలి అనే విషయాలు తెలియక రైతులు ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.పంటకు సరైన సమయంలో యూరియా వేయకపోతే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని,అలాంటి సమయంలో యాప్‌లో బుకింగ్ కోసం రైతులను గంటల తరబడి వేచి ఉండేలా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సాంకేతికతను ఉపయోగించడం మంచిదే అయినప్పటికీ, దాని వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని వృద్ధ రైతులు, చిన్న రైతులకు యూరియా సులభంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు యాప్‌లు కాదు.. సకాలంలో యూరియా అవసరమని, యూరియా కొరతతో రైతులు పంట నష్టపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్‌రావు, గూడూరి భరత్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, యువజన అధ్యక్షుడు మండల శీలం స్వామి, బీఆర్ఎస్ నాయకులు కోడె శ్రీనివాస్, సుంచు గణేష్, బీఆర్ఎస్వీ నాయకుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన చింతపల్లి లక్ష్మణరావు కుమార్తె వివాహ వేడుక బుధవారం హరిమళ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ వెంగళ అనిత-శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, సీనియర్ నాయకులు మాదాడి గజానంద రావు, నరాల దేవేందర్, వేణుగోపాల్ రావు, కమలాకర్ రావు, మంత సందీప్, బొల్లం దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాల్లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం..

**-అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల, :

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026–27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు, అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ డి.ఎస్. వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ డి.ఎస్. వెంకన్న మాట్లాడుతూ

జిల్లాలోని గిరిజన సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాలలో డిగ్రీ లెక్చరర్ పోస్టుల్లో ఫ్యాషన్ డిజైన్‌కు మూడు, ఇంటీరియర్ డిజైన్‌కు ఒకటి, డిజిటల్ ఇమేజింగ్/ఫొటోగ్రఫీకి ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అలాగే మానాల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో TGT ఫిజికల్ సైన్స్‌కు ఒక పోస్టు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

డిగ్రీ లెక్చరర్ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని, అదే సబ్జెక్టులో కనీసం రెండేళ్ల బోధన లేదా ఫీల్డ్ అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. టీజీటీ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీతో పాటు బి .ఎడ్, టెట్ ఉత్తీర్ణత తప్పనిసరిగా ఉండాలని,అభ్యర్థులు ఇంగ్లిష్ మీడియంలో బోధించగల సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపారు.

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 2న ఉదయం 9 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గిరిజన సంక్షేమ డిగ్రీ మహిళా కళాశాలలో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జిరాక్స్ సెట్లను వెంట తీసుకురావాలని తెలిపారు.బాలికల విద్యాలయాల్లోని పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు.



## యువత స్వయం ఉపాధితో ముందుకు రావాలి..

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, వేములవాడ**

యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రితో పాటు అడ్వాన్ మెన్స్ వేర్ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువతలో ప్రతిభ, నైపుణ్యాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని అన్నారు. వేములవాడ పట్టణంలో నూతనంగా ఆసుపత్రి,వస్త్ర దుకాణం ఏర్పాటు చేయడం అభినందనీయమని, స్థానికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు...



## శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగలు నిర్వహించుకోవాలి..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**-మిలాద్-ఉన్-నబి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

మిలాద్-ఉన్-నబి పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలు శాంతియుత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మిలాద్-ఉన్-నబి వేడుకల్లో ఎస్పీ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కీర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. హిందూ, ముస్లిం సోదరులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని పండుగలను పరస్పర సహకారం, సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.మిలాద్-ఉన్-నబి వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ర్యాలీలు సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించినట్లు తెలిపారు. ప్రజలంతా శాంతి, సౌభ్రాతృత్వంతో పండుగలను నిర్వహించుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు .



## యూత్ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా మోకిడి మారుతి

బలగం టీవీ,బోయినిపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మోకిడి మారుతి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగుల అనిల్, బోయినిపల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని మారుతి తెలిపారు.

## కాంగ్రెస్ బోయినిపల్లి మండల నూతన కమిటీ నియామకం..

**పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

బలగం టీవీ, బోయినిపల్లి:

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నియమించారు. మొత్తం 21 మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన కమిటీ నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు అందజేశారు.

మండల ఉపాధ్యక్షులుగా గుడి శ్రీనివాస్ రెడ్డి, చంద్రగిరి ప్రేమ్, జనరల్ సెక్రటరీలుగా నిమ్మ భరత్ రెడ్డి, కత్తెరపాక శ్రీనివాస్, సనా సత్యం, సార్ల వసంత, సెక్రటరీలుగా అమిరిశెట్టి భూమిరెడ్డి, గొట్ల వెంకటేష్, నేరెళ్ల అంజయ్య, గుడి రాజశేఖర్ రెడ్డి, కన్నం సుదర్శన్, ఆకుల రాజును నియమించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుద్దాల జమున, పర్లపెల్లి మధుసూదన్, ఎలుగునూరి జలంధర్, మాడిశెట్టి సరిత, కోరేపు కొండ మల్లయ్య, ముక్తవరం తులసి, అమిదాల లత, లాల్ కనకయ్య, మహమ్మద్ యూసుఫ్‌లను నియమించారు.

ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను వివరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బలమైన కార్యకర్తల వ్యవస్థను ఏర్పాటు చేసి పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీకి మరింత పేరు తీసుకొచ్చేలా కృషి చేస్తామని మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ తెలిపారు. కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే రోజు రూ.3.50 లక్షల విలువైన రెండు ఎల్ఓసీలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**బలగం టీవీ, జగిత్యాల:**



అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన ఇద్దరు బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి, ఒకే రోజు రూ.3.50 లక్షల విలువైన రెండు ఎల్ఓసీలను మంజూరు చేయించారు.

జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మంగళపల్లి దేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఆమెకు అవసరమైన ప్రత్యేక వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంగళపల్లి దేవమ్మకు రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీని వైద్య ఖర్చుల కోసం మంజూరు చేయించారు. అదే గ్రామానికి చెందిన కాటిపెల్లి రాజిరెడ్డికి కూడా అత్యవసర వైద్య చికిత్స అవసరమని తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే చర్యలు తీసుకుని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.1 లక్ష విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఒకే రోజు ఇద్దరు బాధితులకు కలిపి రూ.3.50 లక్షల విలువైన ఎల్ఓసీలు మంజూరు కావడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఆపద సమయంలో అండగా నిలిచి, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## భావితరాల భవిష్యత్తు కోసమే వన మహోత్సవం

**ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్...**

**బలగం టీవీ, బోయినిపల్లి:**

భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సర్పంచ్ నల్లమోహన్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రకృతి పరిరక్షణ, స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతర సహకారంతో బోయినిపల్లి ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బోయినిపల్లి గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోహన్, ఏపీవో సబిత, కార్యదర్శి అనిల్, నాయకులు మెరుపుల జలంధర్, వాసాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు దూస శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వన ఉత్సవంతో పచ్చదనం..

**ఉచిత కంటి వైద్య శిబిరంతో ప్రజలకు ఆరోగ్య సేవలు..**

**- వన ఉత్సవం, ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహణ..**

**బలగం టీవీ, సిరిసిల్ల:**

సిరిసిల్ల పురపాలక సంఘం 8వ వార్డులో కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ ఆధ్వర్యంలో వన ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం నర్సరీల ద్వారా అభివృద్ధి చేసిన మొక్కలను వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే కాత్యాయని కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ మాట్లాడుతూ.. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. వన ఉత్సవంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లో అభివృద్ధి చేసిన మొక్కలను వార్డు ప్రజలకు పంపిణీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్న కౌన్సిలర్, కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కాత్యాయని కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ దొంతునేని కళ్యాణి అశోక్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ జెల్లా కిషన్, వార్డు ప్రజలు, పెద్దలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయంతోనే నేల ఆరోగ్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్**

**బలగం టీవీ, బీర్పూర్**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు రైతుల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ అన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో మంగళవారం రైతులకు ప్రకృతి వ్యవసాయం, పంటల సమగ్ర సస్యరక్షణపై అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వి. భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచించిన మేరకే ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. పంటల సాగులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.పంటల్లో పురుగుల సాంద్రతను ముందుగా గుర్తించిన అనంతరం జీవ నియంత్రణ పద్ధతులను అవలంబించాలని సూచించారు. తద్వారా పురుగులు, తెగుళ్ల ఉధృతిని సమర్థంగా అరికట్టవచ్చన్నారు. వేపనూనె, ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటి జీవ నియంత్రణ ఉత్పత్తులను అవసరమైన మేరకు వినియోగించాలని తెలిపారు.రైతులకు వివిధ వ్యవసాయ పథకాలతో పాటు ఎఫ్ఎఫ్ఎస్ బుకింగ్ యాప్ వినియోగం, పంటల సమగ్ర సస్యరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి, టెక్నికల్ ఏవో శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ ఎలమట్ల హరీశ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హర్షకోట రాజగోపాల్‌రావు, ఆదర్శ రైతు రాములు, కృష్ణారావు, శిరీషతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల దారి సమస్యకు ప్రజావాణిలో పరిష్కారం



**-కలెక్టర్ ఆదేశాలతో సుగమమైన మార్గం..**

**-బీడు భూమిలో పచ్చని వరి నాట్లు**

**బలగం టీవీ రాజన్న సిరిసిల్ల:**

దశాబ్దాలుగా దారి లేక ఇబ్బందులు పడుతున్న రైతు కుటుంబానికి ప్రజావాణి మార్గం చూపింది. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు అందించిన దరఖాస్తుపై వెంటనే స్పందించిన కలెక్టర్.. సంబంధిత రెవెన్యూ అధికారులను సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో సుమారు 25 ఏళ్లుగా దారి సమస్యతో బీడుగా ఉన్న భూమిలో ప్రస్తుతం వరి నాట్లు పడి పచ్చదనం పరుచుకుంది.

**దశాబ్దాలుగా దారి కోసం ఇబ్బందులు**

తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సందిరి రాజుకు సర్వే నంబర్ 173లో 2 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. తన పొలానికి వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో దాదాపు 25 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారి సౌకర్యం లేకపోవడంతో భూమిని సాగు చేయలేక బీడుగా ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ నెల 3న సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణికి రాజు కుటుంబ సభ్యులు హాజరై తమ సమస్యను కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను విన్న కలెక్టర్ వెంటనే స్పందించి తంగళ్లపల్లి రెవెన్యూ అధికారులను పరిష్కారం చూపాలని ఆదేశించారు.

**కల నెరవేరి.. పొలంలో నాట్లు**

కలెక్టర్ ఆదేశాల మేరకు తంగళ్లపల్లి మండల రెవెన్యూ అధికారులు జిల్లెల్ల గ్రామానికి చేరుకుని సందిరి రాజు తన పొలానికి చేరుకునేందుకు దారి సౌకర్యాన్ని కల్పించారు. దీంతో ఆనందం వ్యక్తం చేసిన రాజు తన పొలాన్ని దున్నించి వరి నాట్లు వేశారు.25 ఏళ్లుగా ఎదుర్కొంటున్న దారి సమస్యను ప్రజావాణి ద్వారా కలెక్టర్ పరిష్కరించారని రాజు హర్షం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి సాగు చేసుకునే అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## సిరికొండలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ..



**- ఆధ్యాత్మిక అభివృద్ధికి మరో ముందడుగు..**

**- రూ. 50 లక్షల సీజీఎఫ్ నిధులతో ఆలయ నిర్మాణం – భక్తులకు మెరుగైన వసతులు..**

**బలగం టీవీ, కథలాపూర్:**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ₹50 లక్షల CGF నిధులతో చేపట్టనున్న ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిరికొండ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిలవనుందని అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని తెలిపారు. సిరికొండలో ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగొద్దు..




**బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి**

**డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) రెండో విడత ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు . బుధవారం సిరిసిల్ల పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో ఎస్ఐఆర్ రెండో విడత ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమనికి డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ హాజరై, మాట్లాడుతూ అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందన్నారు.ఎస్ఐఆర్ మొదటి విడతలో వివిధ కారణాలతో కొంతమంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయలేకపోయారని తెలిపారు. పాత చిరునామాల్లో లేని ఓటర్లు, ఒకటికి మించిన ఓట్లు కలిగి ఉన్నవారు, మరణించిన వారి వివరాలను కూడా పరిశీలించి జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాను బీఎల్ఏలు క్షుణ్ణంగా పరిశీలించి, స్థానికంగా లేని వారు, మరణించిన వారు, డూప్లికేట్ ఓట్లు, అచ్చుతప్పులతో నమోదైన వివరాలను గుర్తించాలని సూచించారు. ప్రతి బీఎల్ఏ ప్రతిరోజూ కనీసం 30 ఇళ్లను సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించి, తప్పులున్న వివరాలను సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో కీలకమని, అర్హులైన ఓటర్లకు తమ ఓటు హక్కు దక్కేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఫక్రుద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకునూరి బాలరాజు, వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు...

**బలగం టీవీ, సిరిసిల్ల:**

ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు మీలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టారు.

జామే మజీద్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ చౌక్ మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. పెద్ద సంఖ్యలో యువత ర్యాలీలో పాల్గొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి, ప్రధాన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అనంతరం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. జామే మజీద్ నుంచి దర్గా వరకు ముస్లిం సోదరులు పాదయాత్ర నిర్వహించారు.

ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన ఖీర్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటునిర్వాహకులుఖీర్ పంపిణీ చేశారు.

మీలాద్ ఉన్ నబీ వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమాలు శాంతి, సోదరభావం, దయ, మానవత్వం, సేవాభావం వంటి విలువలను చాటుతూ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షులు యూసుఫ్, ముస్తఫా, సత్తార్, సయ్యద్ సమద్, రఫిక్, మునీర్,









# ఏఎఫ్‌సీ అండర్–20 ఆసియా కప్ అర్హత పోటీలకు భారత జట్టు ప్రకటన

బలగం టీవీ, హైదరాబాద్

తాష్కెంట్ వేదికగా ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరగనున్న ఏఎఫ్‌సీ అండర్–20 ఆసియా కప్ అర్హత పోటీలకు భారత 23 మంది సభ్యుల జట్టును అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య బుధవారం ప్రకటించింది. జాతీయ శిబిరానికి పిలిచిన 30 మంది నుంచి ఎనిమిది మందిని వివిధ కారణాలతో తప్పించగా.. డానియల్ మకక్‌మయుమ్ జట్టులోకి వచ్చాడు.

జూన్‌లో బెంగళూరులో ట్రయల్స్ ప్రారంభమైనప్పటి నుంచి 100 మందికి పైగా ఆటగాళ్లను పరిశీలించిన అనంతరం తుది జట్టును ఎంపిక చేశారు. మహేశ్ గావ్లీ నేతృత్వంలోని భారత జట్టు ఇటీవల సింగపూర్‌తో జరిగిన రెండు స్నేహపూర్వక మ్యాచ్‌ల్లో 3–0, 1–0తో గెలిచింది. యెమెన్‌తో మ్యాచ్ 0–0తో డ్రా కాగా.. వెస్ట్ ఏషియన్ జట్టుతో మరో మ్యాచ్‌లో 1–0తో విజయం సాధించింది.

సిరియా, ఉజ్బెకిస్థాన్, బంగ్లాదేశ్‌తో పోటీ

భారత జట్టు గురువారం తాష్కెంట్‌కు చేరుకోనుంది. గ్రూప్ 'బి'లో భాగంగా ఆగస్టు 31న సిరియాతో, సెప్టెంబర్ 3న ఆతిథ్య ఉజ్బెకిస్థాన్‌తో, సెప్టెంబర్ 6న బంగ్లాదేశ్‌తో భారత్ తలపడనుంది.

ఎనిమిది గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్లతో పాటు ఉత్తమంగా నిలిచిన ఏడు రన్నరప్ జట్లు ఏఎఫ్‌సీ అండర్–20 ఆసియా కప్ చైనా 2027 ప్రధాన టోర్నీకి అర్హత సాధిస్తాయి.

**భారత జట్టు**

గోల్‌కీపర్లు: జస్కరన్ దూబ్, ప్రణవ్ సుందరరామన్, సూరజ్ సింగ్ అహైబామ్.

డిఫెండర్లు: ఆషర్ రెబెల్లో, బుంగ్‌సన్ సింగ్ తఖెల్లంబామ్, కరిష్ సోరం, మలెంగంబా సింగ్ థోక్చోమ్, సుమిత్ శర్మ బ్రహ్మాచారిమయుమ్, యైఫారెంబా చింగఖామ్.

మిడ్‌ఫీల్డర్లు: అనికేత్ యాదవ్, డానీ మీతెయ్ లైశ్రామ్, మహ్మద్ అర్బాష్, రిషి సింగ్ నింగ్తౌఖోంగ్‌జామ్, రిషికాంతా మీతెయ్ లైశ్రామ్, శాంసన్ అహోంగ్‌షాంగ్‌బామ్, షామి సింగమయుమ్.

ఫార్వర్డ్లు: డానియల్ మకక్‌మయుమ్, గుస్లీబా వాంగ్‌ఖైరాక్‌పామ్, హతీమ్ అలీ, ఒమాంగ్ దొడుమ్, ప్రశాంత్ జాజో, రోహన్ సింగ్ చాఫామయుమ్, విశాల్ యాదవ్.

# గెలుపు ముంగిట టీమిండియా

**శ్రీలంకపై బిగిసిన పట్టు**

**ఫాలోఆన్‌లోనూ లంక తడబాటు: రెండో ఇన్నింగ్స్‌లో 229/6**

**ప్రస్తుత ఆధిక్యం 16 పరుగులు మాత్రమే; నేడే ఆఖరి రోజు**

**భారత్‌ను వేధిస్తున్న వర్ష సూచన**

బలగం టీవీ, కొలంబో



శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు విజయం ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ ఇన్నింగ్స్ లోటుతో ఫాలోఆన్ ఆడుతున్న శ్రీలంక.. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. ప్రస్తుతం లంక జట్టు కేవలం 16 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉంది. క్రీజులో కేశర నువాంత (3), సోనాల్ దినుషా (7) ఉన్నారు. ఆఖరి రోజైన గురువారం లంక మిగిలిన వికెట్లను త్వరగా పడగొడితే భారత్‌కు విజయం సులువవుతుంది. అయితే, ఐదో రోజు వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను కొంత ఆందోళనకు గురిచేస్తోంది.

తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకు లంక ఆలౌట్ అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోరుతో నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 290 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా (103; 162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లు) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. లంక తొలి ఇన్నింగ్స్ ఆఖరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ పడగొట్టాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ (3/52), మానవ్ సుతార్ (3/85) మూడేసి వికెట్లతో రాణించగా, మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాలకు తలో వికెట్ దక్కింది.

ఫాలోఆన్ ఆడించిన గిల్.. ఆకట్టుకున్న బౌలర్లు మ్యాచ్‌పై పూర్తి ఆధిక్యం సాధించేందుకు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ శ్రీలంకను ఫాలోఆన్ ఆడించాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలోనే సిరాజ్ (ఉడానా 3) లంకకు షాకిచ్చాడు. అనంతరం కామిల్ మిశ్రా (32)ను జడేజా అవుట్ చేయగా, పసిందు సూర్యబండార (92), కామిందు మెండిస్ (58) అర్ధసెంచరీలతో నిలకడగా ఆడుతూ 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

అయితే, ప్రసిధ్ కృష్ణ అద్భుతమైన క్యాచ్‌తో మెండిస్‌ను అవుట్ చేసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు. చివరి సెషన్‌లో మానవ్ సుతార్ చెలరేగి ప్రమాదకరంగా మారిన సూర్యబండారతో పాటు కెప్టెన్ ధనంజయ డిసిల్వా (23)ను వరుస ఓవర్లలో పెవిలియన్ పంపాడు. ఆ వెంటనే డిక్వెల్లాను సారాన్ష్ జైన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేయడంతో శ్రీలంక తీవ్ర కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన దినుషాను గురువారం తొలి సెషన్‌లోనే అవుట్ చేస్తే భారత్ విజయం లాంఛనం కానుంది.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో బుమ్రాకు షాక్.. నంబర్ వన్‌గా స్టార్క్





**15 ఏళ్ల కెరీర్‌లో తొలిసారి అగ్రస్థానంలో ఆసీస్ పేసర్**

**రెండో స్థానానికి పడిపోయిన టీమిండియా స్టార్**

**టాప్-10లోకి రిషభ్ పంత్.. 11వ స్థానానికి జైస్వాల్**

బలగం టీవీ, హైదరాబాద్

టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆధిపత్యానికి తెరపడింది. గత రెండేళ్లుగా సుదీర్ఘ ఫార్మాట్‌లో నంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్న బుమ్రా.. తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 872 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

15 ఏళ్ల కెరీర్‌లో తొలిసారి

36 ఏళ్ల మిచెల్ స్టార్క్ తన 15 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో తొలిసారి టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా నిలిచాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించిన స్టార్క్.. టాప్–3లోకి ప్రవేశించాడు. తాజాగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో 10 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలవడంతో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు.

రెండేళ్ల తర్వాత బుమ్రాకు రెండో స్థానం

2024 ఫిబ్రవరిలో తొలిసారి టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా నిలిచిన బుమ్రా.. అప్పటి నుంచి ఎక్కువకాలం అగ్రస్థానంలోనే కొనసాగాడు. తాజాగా 862 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. గాయం కారణంగా శ్రీలంక పర్యటనకు దూరమైన బుమ్రా.. సిరీస్‌కు ముందు 870 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రెండు మ్యాచ్‌లకు దూరం కావడంతో అతడి రేటింగ్ పాయింట్లు తగ్గాయి.

టాప్–5 బౌలర్లు

మిచెల్ స్టార్క్ (ఆస్ట్రేలియా) – 872
జస్ప్రీత్ బుమ్రా (భారత్) – 862
మ్యాట్ హెన్రీ (న్యూజిలాండ్) – 861
ప్యాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) – 841
మార్కో యాన్సెన్ (దక్షిణాఫ్రికా) – 825

టాప్–10లోకి పంత్

టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ ఆరు స్థానాలు మెరుగుపరుచుకుని ఏడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. పంత్, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇద్దరూ 711 రేటింగ్ పాయింట్లతో సంయుక్తంగా ఏడో స్థానంలో ఉన్నారు.

శ్రీలంకతో గాలెలో జరిగిన తొలి టెస్టులో పంత్ 39, 66 పరుగులు చేశాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ అర్ధశతకంతో రాణించడంతో అతడు టాప్–10లోకి ప్రవేశించాడు.

మరోవైపు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండు స్థానాలు దిగజారి 701 రేటింగ్ పాయింట్లతో 11వ స్థానానికి చేరుకున్నాడు.

టాప్–5 బ్యాటర్లు

హ్యారీ బ్రూక్ (ఇంగ్లండ్) – 874
జో రూట్ (ఇంగ్లండ్) – 850
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా) – 840
ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా) – 811
టెంబా బవుమా (దక్షిణాఫ్రికా) – 775



# జడేజా చెత్త రికార్డు..

**స్పిన్నర్లలో అత్యధిక 'నో బాల్స్' అతడివే!**

**2021 నుంచి టెస్టుల్లో ఏకంగా 88 నో బాల్స్ విసిరిన టీమిండియా ఆల్‌రౌండర్**

**శ్రీలంకతో రెండో టెస్ట్‌లోనూ నాలుగింటితో నిరాశ.. భారత్‌పై లంకపై బిగిసిన పట్టు**

**నో బాల్స్‌లో అఫ్గానిస్తాన్ తర్వాత రెండో స్థానంలో నిలిచిన భారత బౌలింగ్ యూనిట్**

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఒక అనవసరమైన, అప్రియమైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టుల్లో అత్యల్ప వ్యవధిలోనే అత్యధిక నో బాల్స్ వేసిన స్పిన్నర్‌గా తీవ్ర విమర్శలు మూటగట్టుకున్నాడు. 2021 ఏడాది నుంచి ఇప్పటివరకు జడేజా టెస్టుల్లో ఏకంగా 88 నో బాల్స్ వేశాడు.

శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులోనూ జడేజా తన పాత పొరపాటును పునరావృతం చేస్తూ మొత్తం 4 నో బాల్స్ విసిరాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3 నో బాల్స్ వేయగా, రెండో ఇన్నింగ్స్‌లో ఒక నో బాల్ వేశాడు. తొలి టెస్ట్‌లోనూ ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున 4 నో బాల్స్ వేయడం గమనార్హం. ఇందులో ఒక నో బాల్ శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. జడేజా తర్వాత పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ (40) రెండో స్థానంలో ఉన్నాడు.

టెస్టుల్లో స్పిన్నర్ల నో బాల్స్ రికార్డు:

రవీంద్ర జడేజా - 88
నోమన్ అలీ - 40
లసిత్ ఎంబుల్డెనియా - 33
జాక్ లీచ్ - 19
జోమెల్ వారికన్ - 17

జట్టుగానూ భారత్ తడబాటు రెండో టెస్ట్‌లో కేవలం జడేజా మాత్రమే కాకుండా భారత బౌలర్లందరూ కలిసి మొత్తం 10 నో బాల్స్ వేశారు. దీంతో అంతర్జాతీయ స్థాయిలో టెస్టుల్లో అత్యధిక నో బాల్స్ వేసిన జట్లలో అఫ్గానిస్థాన్ (14) తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచి అప్రతిష్ట మూటగట్టుకుంది.

గెలుపు ముంగిట టీమిండియా ఇదిలా ఉండగా, మ్యాచ్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలోఆన్ ఆడుతున్న శ్రీలంక.. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉడగా, క్రీజులో కేశర నువాంత (3), సోనాల్ దినుషా (7) ఉన్నారు. ఆఖరి రోజైన గురువారం తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో దినుషాను త్వరగా ఆలౌట్ చేస్తే భారత్‌కు విజయం లాంఛనమే కానుంది.

# టెస్టుల్లో నోబాల్స్ తగ్గాలంటే ఫ్రీహిట్ నిబంధన పెట్టాలి

**టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే**

బలగం టీవీ, హైదరాబాద్



టెస్టు క్రికెట్‌లోనూ ఫ్రీహిట్ నిబంధనను అమలు చేస్తే నోబాల్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే అభిప్రాయపడ్డారు. శ్రీలంకతో కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో రవీంద్ర జడేజా నాలుగు నోబాల్స్ వేయడంపై సరదాగా స్పందించిన ఆయన.. నోబాల్స్ సమస్యను అధిగమించేందుకు జట్టు కృషి చేస్తోందని తెలిపారు.

ఐదేళ్లలో 88 నోబాల్స్

2021 నుంచి ఇప్పటివరకు టెస్టుల్లో జడేజా ఏకంగా 88 నోబాల్స్ వేశాడు. దీంతో అత్యధిక నోబాల్స్ వేసిన స్పిన్నర్‌గా అతను నిలిచాడు. పాకిస్థాన్ స్పిన్నర్ నౌమన్ అలీ 40 నోబాల్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. శ్రీలంకతో తొలి టెస్టులోనూ జడేజా నాలుగు నోబాల్స్ వేశాడు.

రెండో టెస్టులో జడేజా తొలి ఇన్నింగ్స్‌లో మూడు, మూడో ఇన్నింగ్స్‌లో ఒక నోబాల్ వేశాడు. భారత బౌలర్లు మొత్తంగా 10 నోబాల్స్ వేయడం గమనార్హం.

నోబాల్స్‌పై ప్రత్యేక దృష్టి

నాలుగో రోజు ఆట అనంతరం మీడియాతో మాట్లాడిన బహుతులే.. నోబాల్స్ సమస్యపై స్పందిస్తూ బౌలర్లు అదనపు ప్రయత్నం చేసే క్రమంలో కొన్నిసార్లు క్రీజును దాటుతున్నారని చెప్పారు. బౌలింగ్ ప్రారంభించే స్థానం విషయంలో జడేజా, సారాంశ్ జైన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు.

"నోబాల్స్ సమస్యను అధిగమించడంపై దృష్టి పెట్టాం. ఇది ఆందోళన కలిగించే విషయమే. వికెట్లు పడని పరిస్థితుల్లో బౌలర్లు అదనపు ప్రయత్నం చేసే క్రమంలో ఇలా జరుగుతుంటుంది. అయితే ఇది సాకు కాదు. ఈ సమస్యను సరిదిద్దుకునేందుకు కృషి చేస్తున్నాం" అని బహుతులే పేర్కొన్నారు.

ఫ్రీహిట్ వస్తే నోబాల్స్ తగ్గుతాయి

టెస్టుల్లో ఫ్రీహిట్ నిబంధనను ప్రవేశపెడితే బౌలర్లు నోబాల్ వేయడానికి భయపడతారని బహుతులే సరదాగా వ్యాఖ్యానించారు. నోబాల్‌తో అదనపు పరుగు ఇవ్వడంతో పాటు ఫ్రీహిట్ అవకాశం కూడా ప్రత్యర్థికి లభిస్తుందని, అందువల్ల ఏ జట్టూ ఉద్దేశపూర్వకంగా నోబాల్ వేయాలని కోరుకోదని చెప్పారు.

నెట్ ప్రాక్టీస్‌లోనే బౌలర్ల టేకాఫ్ పాయింట్లను గుర్తిస్తూ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రాక్టీస్‌ను కూడా మ్యాచ్ తరహాలోనే సీరియస్‌గా తీసుకుంటున్నామని, నోబాల్స్ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సాయిరాజ్ బహుతులే స్పష్టం చేశారు.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

**సెప్టెంబర్ 17 నుంచి మహిళల పోటీలు**

**24న పురుషుల క్రికెట్ ప్రారంభం..**

**28న బరిలోకి టీమిండియా**

**శ్రేయస్ అయ్యర్ కెప్టెన్.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్**

బలగం టీవీ, హైదరాబాద్



2026 ఆసియా గేమ్స్ క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. జపాన్ వేదికగా జరగనున్న ఈ క్రీడల్లో ముందుగా మహిళల క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. అనంతరం పురుషుల పోటీలు జరుగుతాయి. జపాన్‌లోని కొరోగి అథ్లెటిక్ పార్క్‌లో అన్ని మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

**ముందుగా మహిళల క్రికెట్**

మహిళల క్రికెట్‌లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, చైనా, థాయ్‌లాండ్ జట్లు పోటీపడనున్నాయి. సెప్టెంబర్ 17న పోటీలు ప్రారంభం కానుండగా.. భారత మహిళల జట్టు 18న ఆతిథ్య జపాన్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.

సెప్టెంబర్ 20న సెమీఫైనల్స్, 22న ఫైనల్, కాంస్య పతక పోరు నిర్వహించనున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో టీమిండియా బరిలోకి దిగనుంది. గత ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన భారత జట్టు మరోసారి పసిడి పతకాన్ని దక్కించుకోవాలని పట్టుదలగా ఉంది.

**పురుషుల పోటీలు ఇలా..**

పురుషుల క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మరో నాలుగు జట్లు గ్రూప్ దశలో తలపడనున్నాయి.

గ్రూప్-ఏ: ఆఫ్ఘనిస్థాన్, జపాన్, నేపాల్

గ్రూప్-బీ: హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్

గ్రూప్ దశలో విజేతలుగా నిలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌లో నేరుగా అర్హత సాధించిన జట్లతో తలపడతాయి. గ్రూప్ దశలో ఓడిపోయిన జట్లు టోర్నీ నుంచి నిష్క్రమిస్తాయి.

**28న టీమిండియా తొలి మ్యాచ్**

పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. సెప్టెంబర్ 28న భారత జట్టు తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఇది క్వార్టర్ ఫైనల్ కావడంతో టీమిండియా ప్రత్యర్థి ఎవరో గ్రూప్ దశ పూర్తయ్యాక తేలనుంది.

శ్రేయస్ అయ్యర్ భారత పురుషుల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఆసియా గేమ్స్‌లోనూ పతకంతో సత్తా చాటాలని టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది.

**ఆసియా గేమ్స్ క్రికెట్ పూర్తి షెడ్యూల్ ఇదే**

**మహిళల క్రికెట్ మ్యాచ్‌లు**

సెప్టెంబర్ 17
బంగ్లాదేశ్ × చైనా – నాకౌట్
ఆఫ్ఘనిస్థాన్ × థాయ్‌లాండ్ – నాకౌట్
సెప్టెంబర్ 18
శ్రీలంక × మలేసియా – నాకౌట్
భారత్ × జపాన్ – నాకౌట్
సెప్టెంబర్ 20
సెమీఫైనల్–1: రెండో జట్టు × మూడో జట్టు విజేత
సెమీఫైనల్–2: నంబర్–1 జట్టు × నాలుగో జట్టు విజేత
సెప్టెంబర్ 22
కాంస్య పతక పోరు
ఫైనల్

అన్ని మ్యాచ్‌లు కొలంబో అథ్లెటిక్ పార్క్‌లోనే నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

**పురుషుల క్రికెట్ షెడ్యూల్**

గ్రూప్ దశ
సెప్టెంబర్ 24
ఆఫ్ఘనిస్థాన్ × జపాన్ – గ్రూప్–ఏ
హాంకాంగ్ చైనా × మలేసియా – గ్రూప్–బీ
సెప్టెంబర్ 25
హాంకాంగ్ చైనా × ఒమన్ – గ్రూప్–బీ
ఆఫ్ఘనిస్థాన్ × నేపాల్ – గ్రూప్–ఏ
సెప్టెంబర్ 26
జపాన్ × నేపాల్ – గ్రూప్–ఏ
మలేసియా × ఒమన్ – గ్రూప్–బీ
క్వార్టర్ ఫైనల్స్
సెప్టెంబర్ 28
పాకిస్థాన్ × గ్రూప్–బీ రన్నరప్
భారత్ × గ్రూప్–ఏ రన్నరప్
సెప్టెంబర్ 29
శ్రీలంక × గ్రూప్–ఏ విజేత
బంగ్లాదేశ్ × గ్రూప్–బీ విజేత
సెమీఫైనల్స్
అక్టోబర్ 1
క్వార్టర్ ఫైనల్–1 విజేత × క్వార్టర్ ఫైనల్–4 విజేత
క్వార్టర్ ఫైనల్–2 విజేత × క్వార్టర్ ఫైనల్–3 విజేత
పతకాల పోటీలు
అక్టోబర్ 3
కాంస్య పతక పోరు
ఫైనల్